క్లుప్తంగా

పోలీసుల ఆకస్మిక తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

గోదావరిఖని: గంజాయి విక్రయాలపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు కిరాణ షాపులు, గంజాయి వినియోగ ప్రాంతాల్లో తనిఖీ చేశారు. సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీనివాస్, రమేశ్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని దుకాణాల్లో శుక్రవారం సాయంత్రం ఇన్‌చార్జి ఎస్సై నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దుకాణాల్లో గంజాయి నిల్వ చేసినా, అమ్మినా, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి అమ్మితే కఠిన చర్యలు

సుల్తానాబాద్‌రూరల్: గంజాయి అమ్ముతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రావణ్‌కుమార్ అన్నారు. సుల్తానాబాద్‌లోని అనుమానం ఉన్న కిరాణ షాపులను శుక్రవారం రాత్రి ఎస్సై తనిఖీ చేశారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



లైట్లను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ దేవక్క

రామగిరి: మండల ప్రజా పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పన్నూర్ చౌరస్తా వద్ద, సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆమె ప్రారంభించారు. మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ ఎంపీటీసీ చిందం మహేశ్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, నాయకులు వనం రాంచందర్‌రావు, గంట వెంకటరమణారెడ్డి, ముస్త్యాల శ్రీనివాస్, కొరుకొప్పుల తులసీరాంగౌడ్, బండారి సదానందం, ఎల్లె రామ్మూర్తి, గాజుల శ్రీనివాస్, కాటం సత్యం, ఉడుత శంకర్, దాసరి శివ, జాగిరి రజిత, సిద్దం మురళి, మల్లేశ్, అవినాష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న వీహెచ్‌ఆర్ సభ్యులు

గోదావరిఖనిటౌన్: స్థానిక హనుమాన్‌నగర్‌కు చెందిన ఏక్ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యఖర్చుల కోసం వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ నిర్వాహకుడు వ్యాల్ల హరీశ్‌రెడ్డి సూచన మేరకు తండ్రి వ్యాల్ల రాంరెడ్డి శుక్రవారం రూ.20వేలు బాధితుడికి అందజేశారు.

డయల్ యువర్ ఆర్టీసీ డీఎంకు స్పందన



మాట్లాడుతున్న డీఎం

గోదావరిఖని టౌన్: గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమానికి స్పందన లభించింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు చేపట్టిన కార్యక్రమంలో ప్రయాణికులు తమ సమస్యలు తెలిపారు. గోదావరిఖని నుంచి మణుగూరు, జమ్మికుంట, మంథని, కరీంనగర్ రూట్లలో బస్సుల సంఖ్య, ట్రిప్పుల సంఖ్యను పెంచాలని ప్రయాణికులు కోరారు. డీఎం దీనికి సానుకూలంగా స్పందించి కొత్త బస్సులు వచ్చిన తర్వాత అధికారుల ఆదేశానుసారం బస్సులు, ట్రిప్పుల సంఖ్య పెంచుతామని ఆయన తెలిపారు.

మక్కాన్‌సింగ్ సేవాసమితి చేయూత

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామానికి చెందిన పొన్నం రాము కుటుంబానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో చేయూతనందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాము(35) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందాడు. రాము మృతదేహాన్ని స్వగ్రామమైన పుట్నూర్‌కు తీసుకువచ్చేందుకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలీఠాకూర్ గ్రామస్తుల ద్వారా తెలుసుకున్నారు. అంబులెన్స్ అద్దెఖర్చులు రూ.12వేలు చెల్లించి రాము మృతదేహం స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు ఆమె సహకరించారు. గతంలో కూడా రాము చికిత్స కోసం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రూ.2.5లక్షల ఎల్‌వోసీ అందజేశారు.



ధర్మారం: మేడారం అమరేశ్వరాలయంలో పూజలు చేస్తున్న మహిళలు



కమాన్‌పూర్ శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



పెద్దపల్లిరూరల్: రాగినేడు శివాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



మంథని: ఉసిరిక చెట్టు వద్ద పూజలు



ఫెర్టిలైజర్‌సిటీ: వ్రతాల్లో పాల్గొన్న భక్తులు



రామగుండం: శివాలయంలో కార్తీక వ్రతాలు



ఫెర్టిలైజర్‌సిటీ: తులసి కోట వద్ద పూజలు



ధర్మారం: బస్సుల కోసం వేచి ఉన్న భక్తులు



ఎలిగేడు: రాములపల్లిలోని నాగలింగేశ్వర ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతం

కార్తీకం.. వర్ణశోభితం

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని పలు ఆలయాల్లో శుక్రవారం కార్తీకశోభ సంతరించుకుంది. తెల్లవారుజాము నుంచి శివాలయాల్లో శివలింగానికి అభిషేకం చేసేందుకు భక్తులు బారులు తీరారు. మహిళలు తులసి కోట వద్ద కార్తీక వ్రతం చేసుకున్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, గోపూజ, రుద్రాభిషేకాలు, తులసి కల్యాణం, దీపోత్సవం నిర్వహించారు. భక్తులు ఆలయాల్లో ఉసిరిక దీపాలు వెలిగించారు. సాయంత్రం ఆలయాల్లో అఖండ దిపోత్సవం, జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం గోదారమ్మకు దీపాలు వదిలారు. ఉసిరితో పాటు రాసగుమ్మడి, ఇతర వస్తువులను బ్రాహ్మణులకు దానం చేసి ఆశీర్వాదం పొందారు. - సాక్షి నెట్‌వర్క్



రామగుండం: శ్రీసాయిబాబా మందిరంలో కార్తీక దీపోత్సవం



సుల్తానాబాద్: ఓం ఆకారంలో దీపాలు



జ్యోతినగర్: కార్తీక దీపోత్సవంలో భక్తులు



జూలపల్లి: రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్ శివాలయంలో..



రామగుండం: తులసి పూజ చేస్తున్న మహిళ

తబితా ఆశ్రమానికి అన్నివిధాలా సహకరిస్తాం

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలోని అనాథ చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతామని, వారి ఎదుగుదలకు అన్నివిధాలుగా సహకరిస్తామని గోదావరిఖనికి చెందిన పులవేన అనిత -క్రాంతికుమార్ అన్నారు. తబితా ఆశ్రమాన్ని శుక్రవారం వారు సందర్శించి చిన్నారుల సంక్షేమానికి ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్‌నాయక్‌కు రూ.50వేల విలువ గల చెక్కు అందజేశారు. వారి కుమార్తె కృతినందన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చిన్నారులకు స్వెటర్లు, నూతన వస్త్రాలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెంట రాజేశ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, శివరాత్రి గంగాధర్, సారయ్యనాయక్ ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న దాతలు

సీతారామయ్య వ్యాఖ్యలు సరికాదు

రామగిరి: సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య చేసిన వ్యాఖ్యలు సరికాదని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఏరియా వైస్ ప్రసిడెంట్ కోట రవీందర్‌రెడ్డి అన్నారు. సెంటినరీకాలనీ శ్రీపాదభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి అభివృద్ధి కోసం మినిమమ్ వేజ్‌బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రభుత్వ పెద్దలతో చర్చించి కార్మికుల సంక్షమానికి కృషి చేస్తున్నారన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి పనిచేస్తుంటే ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతియాదవ్, బ్రాంచ్ కార్యదర్శులు ఎన్.శ్రీనివాస్‌రావు, సాయికృష్ణ, పిట్ కార్యదర్శులు మందల కొమురయ్య, రామిండ్ల మనోహర్, సదానందం, పీ.వీ.గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి ఓర్వలేక నిరాధార ఆరోపణలు చేస్తున్నారు

మంథని: మంథని మున్సిపాలిటీలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో జీర్ణించుకోలేని కొందరు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో రూ.కోటి చొప్పున నిధులు కేటాయింపు జరిగిందన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సరిచేస్తామన్నారు. వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వీకే రవి, నక్క నాగేంద్ర, కుర్ర లింగయ్య, నాయకులు కొట్టె రమేశ్, వేముల సమ్మయ్య ఉన్నారు.

ఆలయ నిర్మాణంలో వివాదం కాలనీవాసుల రాస్తారోకో

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లో ఆలయ నిర్మాణంలో వివాదం నెలకొనగా ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం కృష్ణానగర్‌లో 3గుంటల స్థలం గతంలో శివకేశవ ట్రస్ట్ పేరుతో రిజిస్టర్ చేసుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్నారు. ఖాళీ స్థలంలో గురువారం ఆలయ నిర్మాణానికి కాలనీవాసులు సాగర్‌రావు, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, పలువురు పూజలు చేసి శుక్రవారం పునాది తీసేందుకు అక్కడకు వెళ్లారు. ఆ పక్కనే ఉన్న మరో ఖాళీస్థలానికి సంబంధించిన వ్యక్తి శ్రీనివాస్, మరికొందరు ఈ ప్రాంతంలో ఆలయ నిర్మాణం చేయకూడదని వాదనకు దిగారు. సమాచారం అందుకున్న ఎన్టీపీసీ పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరి ఇరు వర్గాలను స్టేషన్‌కు తరలించారు. పరస్పర ఫిర్యాదుల మేరకు విచారణ చేసి చర్యలు తీసుకుంటామని రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎన్టీపీసీ ఎస్సై సతీశ్ తెలిపారు.

రోడ్డుపై కాలనీవాసుల నిరసన

ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడంతో పాటు ప్రజలపై పెట్రోల్ పోయడాన్ని నిరసిస్తూ కాలనీవాసులు ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్ రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్టీపీసీ ఎస్సై సతీశ్ వారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పడంతో రాస్తారోకో విరమించారు.

సింగరేణి వార్తలు

పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలి

రామగిరి: ఆడిట్ విభాగం వారు తెలియజేసిన విధంగా జాగ్రతలు తీసుకోవాలని, భవిష్యత్‌లో పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆర్జీ–3 ఇన్‌చార్జి జీఎం జి.రఘుపతి ఆదేశించారు. ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏరియాలోని వివిధ గనులు, విభాగాల అధికారులు, సంబంధిత సిబ్బందితో అంతర్గత ఆడిట్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్జీ రీజియన్ అంతర్గత ఆడిట్ విభాగం ఫైనాన్స్ మేనేజర్ పి.మోహన్‌రావు మాట్లాడుతూ ఉద్యోగుల పదోన్నతి, వార్షిక ఇంక్రిమెంట్లు, ఆకస్మిక తనిఖీలో ఉద్యోగుల హాజరు, గైర్హాజరు మొదలుగు అంశాలపై ఆడిట్ విభాగం గమనించిన విషయాలను తెలియజేసి వివరణ అడిగారు. సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది వివరణ ఇచ్చారు. సమావేశంలో ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఓసీపీ–1 స్టోర్ ఇన్‌చార్జి అజయ్‌కుమార్, ఇన్‌చార్జి పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, అధికారులు ఎస్.రామకృష్ణ, మతిన్ హుస్సేన్, విక్రమ్, సాయికృష్ణ, ఆడిట్ విభాగం సిబ్బంది జ్యోతి, విష్ణు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఆర్జీ–3 ఇన్‌చార్జి జీఎం జి.రఘుపతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం దేవునిపల్లిలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు అందుగులపల్లి వద్ద రైల్వే గేటు కష్టాలు తప్పడం లేదు. ఈ రైల్వేగేటు వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అంతే కాకుండా జాతర ఉత్సవాల సమయంలో ఈ ప్రాంతంలో రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. పోలీసులు చొరవ చూపి గేటు వద్ద సిబ్బంది నియమించి వాహనాలు క్రమపద్ధతిన గేటు దాటేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సీపీఐ మహాసభలు విజయవంతం చేయండి

పెద్దపల్లిరూరల్: సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. పెద్దపల్లిలోని బస్టాండ్ వద్ద శుక్రవారం పోస్టర్‌లను పార్టీ నేతలతో కలసి ఆవిష్కరించారు. ఈ నెల 23, 24 తేదీల్లో ఎన్టీపీసీలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. నాయకులు రవీందర్, జ్యోతి, అశోక్, శ్రావణ్, సూరజ్, ఇమ్రాన్ ఉన్నారు.

ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

రామగుండం: ప్రయివేటు ఆస్పత్రుల్లో దోపిడీని నివారించి ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం సంయుక్తంగా డిమాండ్ చేసింది. ఈనెల 25న ఆస్పత్రుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరింది. శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

సుల్తానాబాద్: పట్టణంలోని శాస్త్రినగర్, సుగ్లాంపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సుల్తానాబాద్ ఎస్సై శ్రవణ్ కుమార్ శుక్రవారం రాత్రి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతులు వరిధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోస్తారని, నిర్వాహకులు రక్షణగా సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

మైనర్లకు మద్యం విక్రయిస్తున్నారని ఫిర్యాదు

మంథని: మంథనిలో నిబంధనలకు విరుద్ధంగా మైనర్ బాలురకు మద్యం విక్రయాలు చేస్తున్న వైన్ షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్ శుక్రవారం స్థానిక సీఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీసులు చొరువ తీసుకోవాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ జంగాలపల్లెలో శుక్రవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నారాయణ, శ్రీనివాస్, సదానందం, వెంకటేశ్, సిద్ద శంకర్, మేకల నారాయణ, శ్రీనివాస్, ధర్మాజి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి మేరుగు లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు మల్లేశం పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మంథని: మంథనిలోని శ్రీపాదకాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన 16 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి శుక్రవారం బోగర్వ ఏశ్ ఇంట్లో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. బోగె సర్వేశ్‌ను ప్రశ్నించగా చుట్టుపక్కల రేషన్ దుకాణాలు, మంథనిలోని ఓ రేషన్ దుకాణం డీలర్ నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో అమ్ముతున్నట్లు తెలిపాడు. రేషన్ డీలర్ ధనలక్ష్మి, బియ్యం లభ్యమైన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంథని: మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్ కేంద్రాన్ని చైర్‌పర్సన్ పెండ్రు రమ, అలాగే సూరయ్యపల్లి, కాకర్లపల్లి, మహబూబ్‌పల్లి, గద్దలపల్లి, గోపాల్‌పూర్ కేంద్రాన్ని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రజువారం ప్రారంభించారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కంటి శస్త్రచికిత్స శిబిరం

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు. సింగరేణి ఆర్జీ–1 సీజీఎం సతీమణి యెలిశెట్టి అనిత లలిత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్యులు కంటి పరీక్షల అనంతరం 38 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి శస్త్ర చికిత్సకు తరలించారు.

20న వ్యాసరచన పోటీలు

సుల్తానాబాద్: ఆన్‌లైన్‌లో 20న జరిగే వ్యాసరచన పోటీల్లో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి కోరారు. సుల్తానాబాద్‌లో శుక్రవారం కోర్టు ఆవరణలో పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు.

బీజేపీ సంస్థాగత ఎన్నికల కసరత్తు షురూ

రామగుండం: బీజేపీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో క్రియాశీల సభ్యత్వం కలిగిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పార్టీ జిల్లా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి క్యాతం వెంకటరమణ అన్నారు. అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న క్రియాశీల సభ్యుల సభ్యత్వాలను శుక్రవారం ఆయన పరిశీలించారు.

భగవాన్ బిర్సా ముండాజీ జయంతి

ధర్మారం: మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం యువశక్తి యూత్ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.

రైతులకు న్యాయం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం సుందిళ్ల గ్రామ శివారులోని మైనింగ్ భూముల రైతులకు న్యాయం చేయాలని రైతులు శుక్రవారం ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు.

సమావేశం విజయవంతం చేయాలి

గోదావరిఖని: సింగరేణి మారుపేరు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 20న స్థానిక ప్రధాన చౌరస్తాలో బాధితుల ఐక్య సమావేశం నిర్వహిస్తున్నట్లు బాధితులు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 28న సింగరేణిలో స్ట్రక్చర్ మీటింగ్ సమావేశం ఉన్నందున ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.

నూతన నియామకం

పాలకుర్తి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కన్నాల గ్రామానికి చెందిన ఎండీ ఖాజా అజీమొద్దీన్‌ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.